సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,9 జూన్ 2024

సినిమా షూటింగులకు అనుమతులు

- ట్రాఫిక్ మళ్లింపుతో వెంకన్న భక్తుల ఇక్కట్లు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు శనివారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రముఖ నటుడు రాంచరణ్ గేమ్ చెంజర్ సినిమా షూటింగ్‌కు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో పేరవరం పరిసర ప్రాంతాల్లో చిత్రం యూనిట్ షూటింగ్ చేశారు. అందుకుగాను వాడపల్లి చేరుకునే భక్తులుకు రాకపోకలు లేకుండా ధవలేశ్వరం బ్యారేజీ నుంచి వేమగిరి రావులపాలెం మీదుగా పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. దీంతో విజ్జేశ్వరం, కొవ్వూరు తదితర ప్రాంతంల నుంచి వచ్చే భక్తులు వాడపల్లి చేరుకునేందుకు తీవ్ర వ్యయ ప్రయాసలు పడ్డారు. అలాగే మండల ప్రజలకు బస్సు సౌకర్యం లేక పడరాని పాట్లు పడ్డారు. సినిమా షూటింగ్ లకు అనుమతులు ఇచ్చే ముందు అధికారులు వాడపల్లి చేరుకునే భక్తులకు, మండల ప్రజలకు ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇవ్వాలని భక్తులు, మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయం

- కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల

రావులపాలెం, మేజర్ న్యూస్ : శనివారం మధ్యాహ్నం రావులపాలెంలో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిర్ల మాట్లాడుతూ మా వెన్నంటి నడిచిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలబడతామని తెలియజేసారు. గత 5 సంవత్సరాలలో కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపామని, ప్రతీ ప్రభుత్వానికి యోగ్యతలు, లోపాలు ఉంటాయని, ఏది ఏమైనా ప్రజాతీర్పే అంతిమమని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. జీవితంలోనూ, రాజకీయాలలోనూ ఎన్నో ఎత్తు పల్లాలు చూసిన అనుభవం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ది అని, రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం అని, పడి లేచిన కెరటంలా మరలా తిరిగివస్తామని చిర్ల ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు ద్వారా సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు అందించామని, నూతన ప్రభుత్వం కూడా ప్రజలకు మంచి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, డయాలిసిస్ రోగులకు అందుబాటులో ఉండాలని డయాలిసిస్ సెంటర్ భవనం నిర్మించి ప్రారంభించడం జరిగింది అని, అందులో యూనిట్ కూడా మంజూరై ఉందని, సదరు డయాలిసిస్ సెంటర్ ప్రజలకు

అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేశారు. కొంతమంది అధికారులు కొన్ని విషయాలు జగన్మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్లకుండా చేయడం వలన ఈ ఓటమికి కారణం అయింది అని చిర్ల తెలియచేశారు. గెలుపుని ఆస్వాదించడం అందరూ చేస్తారని దానిని మేము స్వాగతిస్తున్నామని, కానీ ఏదైనా శృతి మించనంతవరకూ బాగుంటుంది అని, ప్రజలు అవకాశం ఇచ్చింది అభివృద్ధి చేయడానికి కానీ, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అని, అటువంటివి కొనసాగకుండా చూడాలని అధికార పక్షాన్ని కోరారు. నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ నమ్ముకున్న కార్యకర్తలకు తోడుగా ఉంటామని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి తెలియచేశారు. ముఖ్యంగా నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎంపీ గంటి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులకు చిర్ల జగ్గిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు.

రామోజీ మృతి పత్రికారంగానికి తీరని లోటు

- సినీ నటుడు రామ్ చరణ్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : అక్షరం అనే ఆయుధంతో పత్రిక రంగంతోపాటు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన దార్శినికుడు రామోజీరావు అని సినీనటుడు కొణిదల రామ్ చరణ్ అన్నారు. గేమ్ ఛేంజర్ చిత్రీకరణలో భాగంగా ఆత్రేయపురం మండలం పేరవరం దానమ్మ ఆలయం వద్ద గేమ్ చేంజర్ షూటింగ్ లో వున్న చిత్ర బృందం రామోజీరావు మృతి చెందిన విషయం తెలిసి నటుడు రామ్ చరణ్, దర్శకుడు శంకర్ చిత్ర యూనిట్ అశ్రు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ పత్రికా రంగంలో చెరగని ముద్ర వేసిన ఈనాడు సంస్థల అధినేత, దిగ్గజ పాత్రికేయులు రామోజీరావు మరణం అత్యంత బాధాకరం అని, తీరని లోటు అని అన్నారు. రాంచరణ్ తో పాటు దర్శకులు శంకర్, నటులు సునీల్, రఘు కారుమంచి, ఇతర చిత్ర బృంద సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.మండల టీడీపీ సంతాపం..పత్రిక రంగ దిగ్గజం రామోజీరావు మృతి ఆ రంగానికి, రాష్ట్రానికి తీరని లోటు అని మండల టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, టీడీపీ నాయకులు ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, కరుటూరి నరసింహారావు, మద్దూరి సుబ్బారావు, పెరిచెర్ల పుల్లంరాజు వర్మ, జుజ్జవరపు శ్రీహరి, కాయల జగన్నాథం, మెర్ల రాము తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పొటెత్తిన భక్తులు

పెద్దాపురం, రూరలు మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,99,950/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.89,619/-లు, కేశఖండన ద్వారా రూ.12,080/-, తులాభారం ద్వారా రూ.750/-, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.27,770/-, స్వామి వార్కి కానుక ద్వారా రూ.350/- వెరశి రూ.4,28,519/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు సమ్మర్ క్యాంప్ ముగింపు సభ

పెద్దాపురం, రూరలు మేజర్న్యూస్ : పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ 9వ తేది ఆదివారం ముగింపు సభ నిర్వహించబడునని పిసిసి కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెలికాని స్టాలెన్, లలితా ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ ఆదిశంకర్, పలువురు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

పాదయాత్రగా వెళ్ళి శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర నాయకులు

రాజా సూరిబాబురాజు

పెద్దాపురం, రూరలు మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో శనివారం ఉదయం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మరియు మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావాలని స్వామివారిని మొక్కుకున్న నేపథ్యంలో పట్టణ, మండలంలోని టిడిపి నాయకులతో కలసి పాదయాత్రగా వెళ్ళి చదలాడ తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దారిపొడవునా ఎన్‌డిఎ కూటమి నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానంలో కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు టిడిపి నాయకులకు స్వాగతం పలికారు. వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామివారి దర్శనం కల్పించి, వేదాశీర్వచనాలు, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, అత్తెం వీరభద్రరావు, జిగిని రాజుబాబు, గెడ్డం పెదకాపు, కొల్లి రాజు, కొల్లి దుర్గాప్రసాద్, బొడ్డు ఉదయ్‌శంకర్, తాటికొండ రమేష్, త్రినిటి శాస్త్రి, కడియం శ్రీను, మామిడి ఈశ్వరరావు, సేనాపతి రామ్‌మనోహర్ లోహియా, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలపై వేసిన రాళ్లు తొలగించండి

- లేదంటే మేమే తొలగిస్తాం
- ఆ చార్జీలు వసూలు చేస్తాం
- వ్యాపారస్తులకు కమిషనర్ ఆదేశం
- పూడికతీత పనుల పరిశీలన

కాకినాడ, మేజర్న్యూస్ : డ్రైనేజీలలో పూడికతీత పనులకు అవరోధంగా ఉన్న స్లాబ్ రాళ్లను తక్షణమే తొలగించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు వ్యాపారులను ఆదేశించారు. స్లాబ్ రాళ్లను స్వచ్ఛందంగా తొలగించకపోతే వాటిని నగరపాలక సంస్థ తరఫున తొలగించి అందుకు అయ్యే ఖర్చును వసూలు చేస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన కాకినాడ నగరంలో పూడికతీత పనులను పర్యవేక్షించారు. గాంధీనగర్, చీడీలపొర ప్రాంతాలలో టీఎంఎక్స్ మిషన్ ద్వారా జరుగుతున్న డి-సిల్టేషన్ పనులను ఆయన పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే రేచర్ల పేట,దుమ్ములపేట, సినిమా రోడ్ ప్రాంతాలలో కార్మికుల ద్వారా జరుగుతున్న పూడికతీత పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. పలుచోట్ల పూడికతీత పనులకు డ్రైనేజీలపై ఉన్న స్లాబ్ రాళ్లు అవరోధంగా ఉన్న అంశాన్ని ఆయన గుర్తించారు. వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు

ప్రాంతాల్లో వ్యాపారస్తులు డ్రైనేజీలను ఆక్రమించి స్లాబ్ రాళ్లను ఏర్పాటు చేశారని, దీనివల్ల డి-సిల్టేషన్ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. సకాలంలో పూడికతీత పనులు పూర్తి కాకపోతే రానున్న రోజుల్లో వర్షాలు పడే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల వ్యాపారులు సహకరించి స్వచ్ఛందంగా డ్రైనేజీలపై వేసిన రాళ్ళను తొలగించాలని సూచించారు. వారం రోజుల్లో డి-సిల్టేషన్ పనులను పూర్తి చేయాలని ఆయన ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు.

వర్షాకాలంలో ఎక్కడా నీరు నిలిచిపోకుండా చూడాలన్నారు. ఆయన వెంట శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ సత్తెప్ప నాయుడు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

రామోజీరావుకు జర్నలిస్టుల సంతాపం

కాకినాడ,మేజర్న్యూస్ : ఈనాడు సంపాదకులు, మయూరి సంస్థల అధినేత, అనేక భాషలలో బ్రాడ్ కాస్ట్ మీడియాలు ఈనాడు ఈటీవీల ఏర్పాటు, అనేక వాణిజ్య సంస్థలను సృష్టించి, కొత్త పుంతలుతొక్కించిన చెరుకూరి రామోజీరావు మృతి పట్ల కాకినాడ జర్నలిస్టులు ఘనంగా సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం స్థానిక ఆర్ఏబి అతిథి గృహంలో సీనియర్ పాత్రికేయులు స్వాతి ప్రసాద్ అధ్యక్షతన సంతాప సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ మీడియాలో కొత్త ఒరవడి సృష్టించి, సినీ సాహితీ, వ్యాపార రంగానికి ఎనలేని సేవలు చేసిన రామోజీరావు మరణం విచారకరమన్నారు. ఈనాడు అనే తెలుగు దినపత్రిక ద్వారా తెలుగు భాషకు అమోఘమైన సేవ చేశారని, వాడుక భాషను వినియోగంలోకి తీసుకురావడంలో కీలక భూమి పోషించిన ఘనత రామోజీరావుదే అని తెలిపారు.

ఈ సంతాప సభ కార్యక్రమంలో పాత్రికేయులు ఈనాడు చిరంజీవి, చంద్రశేఖర్, మంగా వెంకట శివరామకృష్ణ, శివన్నారాయణ రెడ్డి, దురానీ, అంజిబాబు, యన్ టివి సుధీర్, సలీమ్, వర్మ, రాయవరపు ప్రభాకర్, పిచ్చుక రఘు, గుండు శ్రీను, త్రినాథ్, బాల, రామ్ జీ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవసాయ కళాశాల 16వ వార్షికోత్సవం..

విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు కళాశాల విద్య ఎంతో దోహదపడుతుంది.

వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ జి.కరుణాసాగర్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: విద్యార్థులు తమఉజ్వలభవిష్యత్తుకు కళాశాల విద్య ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ జి.కరుణాసాగర్అన్నారు.శనివారం రాజమహేంద్రవరం(కాతేరు) వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ కళాశాల 16వ వార్షికోత్సవ కార్యక్రమం వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ జి.కరుణాసాగర్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతోఎంతోఘనంగావేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినవ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ జి. కరుణాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో విద్యను అభ్యశించడం వలన తమ ఉజ్వల భవిష్యత్తుకు కళాశాల విద్య ఎంతో దోహదపడుతుందన్నారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఆంధ్రా పేపర్ మిల్లు డీజీయం ఫామ్ ఫారస్ట్రీ డా.బి.సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమలోని నిబిడీకృతమైన విద్యను అభ్యశించడం, తమలోని ప్రతిభా నైపుణ్యాలు ద్వారా భవిష్యత్తు ప్రణాళికకు చక్కని రూపకల్పన చేసుకోవడం ద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చునని పెర్కొన్నారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రగతిని వివరించారు.

మార్టేరు వ్యవసాయ సంయుక్త పరిశోధన సహాయ సంచాలకులు డా. డి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకొనేందుకు కళాశాలవిద్య ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఓఎమ్ డా.పిఎల్.ఆర్‌జె ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల నందు గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు విద్యార్థిని విద్యార్థుల పురోగతిని, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యాసంబంధమైన ప్రగతిని గురించి వివరించారు. డా.పి. మునిరత్నం క్రంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మాట్లాడుతూ విద్యార్థిని విధ్యార్థులు క్రమశిక్షణ. కలిగి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్య క్రమానికి విచ్చేసిన అధికారులను ప్రోఫెసర్ హెడ్ ఆఫ్ జెనిటిక్స్ డా. ఎస్.వి. భవాని ప్రసాద్ పుష్పగుచ్చాలను అందించి సాదరంగా వేదిక మీదికి ఆహ్వానించారు.

సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విధ్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా వివిధ డిపార్టమెంట్స్ లో అత్యధిక మార్కులు సాధించిన విధ్యార్థిని విధ్యార్థులకు గోల్డ్ మెడల్స్ బహుకరించడం జరిగింది. అసిస్టెంట్ ప్రోఫిసర్ డా. సిహెచ్. సునీత వందన సమర్పణ చేయగా, విధ్యార్థిని విధ్యార్థులు ప్రదర్శించన నృత్య ప్రదర్శనలు,గేయాలు కార్యక్రమానికి విచ్చేసిన ఆహుతులను ఎంతోగానో అలరించాయి.

శ్రీ మరిడమ్మ అమ్మవారి తొలి గరగలు

- ప్రారంభంలో పాల్గొన్న ఛైర్మన్, అసిస్టెంట్ కమీషనర్

పెద్దాపురం, మేజర్న్యూస్ : శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు 2024 ఆషాఢ మాసంలో జరుగు జాతర మహోత్సవాలు పురస్కరించుకుని, శనివారం ఉదయం 8.30 గంటలకు అమ్మవారి తొలి గరగలు తీసి, శ్రీ అమ్మవారి గరగలను పుర వీధుల గుండా ఊరేగిస్తూ సామర్లకోటలోని అమ్మవారి పుట్టింటికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ డా.చింతపల్లి బ్రహ్మజీ, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శర్మ, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జరుగుతున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్

పెద్దాపురం,మేజర్న్యూస్: పెద్దాపురం పట్టణంలో రామారావుపేటలో గల శ్రీప్రకాష్ టేబుల్ టెన్నిస్ అకాడమీలో 3 రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ 2024 పోటీలలో అండర్-11,అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 మరియు డబుల్స్, మీక్స్, డబుల్స్ విభాగాలలో బాలికలకు, బాలురకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటిరోజు ఆటముగిసేసరికిఅండర్-11, అండర్-13, అండర్-15 విభాగాలలో బాయ్స్ & గరల్స్ క్వాలిఫై అయ్యి, ఫైనల్స్‌కు ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంటు డెవలప్‌మెంటు కమిటి ఛైర్మన్ మరియు శ్రీప్రకాష్ సినర్జి టేబుల్ టెన్నిస్ అకాడమీ డైరెక్టర్లు సిహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 540 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనడానికి పేర్లు నమోదు చేయించుకున్నారని తెలిపారు.

రామోజీరావు మృతికి ఏపీడబ్ల్యూజేఎఫ్ సంతాపం...

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : తెలుగు నాటప్రింట్,అలాగేబ్రాడ్‌కాస్ట్ మీడియాలకు సంబంధించిన ఈనాడు, ఈటీవీ తో బాటు,అనేక వాణిజ్య సంస్థలను సృష్టించి,కొత్త పుంతలు తొక్కించిన చెరుకూరి రామోజీరావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఏపిడబ్ల్యూజేఎఫ్)జిల్లా నాయకులు పి రామరాజు శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు, మీడియాలో కొత్త వరవడి సృష్టించి సాహితీ రంగానికి ఎనలేని సేవ చేసిన రామోజీరావు మరణం విచారకరమన్నారు, తెలుగు భాషకు అమోఘమైన సేవ చేశారని,వాడుక భాషను వినియోగంలోకి తీసుకురావడంలో కీలక భూమి పోషించడం ద్వారా ఆ పత్రికలను పాఠకులకు చేరువచేసి పెద్ద సంఖ్యలో పాఠకులను తయారు చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు,ఆయన మృతి పట్ల ఏజెన్సీ జర్నలిస్ట్ జేఏసి,ఏపీడబ్ల్యూజేఎఫ్,నాయకులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పి.కె.రావు రాజీనామా



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పి.కె.రావు శనివారం రాజీనామా చేశారు.గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈ నెల 4 న వెలువడిన నేపథ్యంలో వైకాపా ఘోర పరాజయం పాలైనందుకు నైతిక భాధ్యత వహిస్తూ తాను రాజీనామా చేసినట్లు రావు తెలిపారు. ఇకపై తాను వైకాపాలోనే కొనసాగుతానని, పార్టీ ఆదేశాల మేరకు నడుచు కొంటానని రావు పేర్కొన్నారు. అలాగే అంబాజీపేట సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ పదవికి దొమ్మేటి సత్యమోహన్ కూడా రాజీనామా చేశారు.

కాజు పరిశ్రమ వద్ద కార్మికుల ఆందోళన

ఏలేశ్వరం, మేజర్న్యూస్ : సిఐటియు ఆధ్వర్యంలో చిన్నింపేట జీడీ పిక్కల పరిశ్రమ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులు 7వ రోజు పరిశ్రమ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లడుతూ యాజమాన్యం కనీసం కార్మికులతో మాట్లాడడానికి సిద్ధపడకపోవడం అన్యాయమని అన్నారు. పనిచేయించుకుని ఇప్పుడు వారిని సంబంధం లేని వ్యక్తులుగా చూడడం సరికాదని వారన్నారు. తక్షణమే కార్మికులను పరిశ్రమలోకి తీసుకుని ప్రొడక్షన్ పెంచి పని కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులు అండగా నిలవాలని కోరారు. ఇప్పుడు వరకు కార్మికుల చేత పని భారం పెంచి లాభాలు సంపాదించిన యాజమాన్యం ఇప్పుడు కార్మికులంటేనే దూరంగా పెట్టే పరిస్థితి కార్మిక చట్టాలకు వ్యతిరేక పద్ధతని వారన్నారు. అందరికీ ఉపాధి కాపాడాలని కార్మిక చట్టాలు ఈ పరిశ్రమలో అమలు చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. సాల్మన్ రాజు, బి. నాని, ఎన్. సుబ్బారావు, బి. అప్పారావు ,వై.చిన్ని, వి.సతీష్, ఏ.కుమారి, ఏ.రత్నం, ఎం. ప్రియాంక ,సూర్యావతి, గౌరీ,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

శిరీష దేవికి గిరిజన మంత్రి పదవి ఇవ్వాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం నూతన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటున్నారు. ఆరు మాసాల క్రితం వరకు సామాన్య అంగన్వాడీ కార్యకర్తగా పనిచేసిన ఒక గిరిజన మహిళ రంపచోడవరం ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం విశేషం. విద్యాధికురాలైన ఎమ్మెల్యే శిరీష దేవికి గిరిజన మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తే రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి వరుసగా ఆరు విడతలు విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఆ తర్వాత కారణాంతరాల వల్ల విజయం సాధించలేకపోయారు. దీంతో 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ 2014, 2019 సంవత్సరాల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. కాగా 2014వ సంవత్సరంలో వైకాపా తరపున ఎన్నికైన వంతల రాజేశ్వరి పార్టీలో తనకు గుర్తింపు లేకపోవడంతో పాటు ఎమ్మెల్సీ అనంత బాబు తో విభేదించి, తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అయితే గత ఐదు సంవత్సరాలలో కాలంలో పార్టీ కార్యక్రమాలలో వంతల రాజేశ్వరి చురుగ్గా పాల్గొన్నప్పటికీ పార్టీలో అన్ని వర్గాలను కూడగట్టడంలో విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో మిరియాల శిరీష దేవి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఘనవిజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం కలిగిస్తుంది. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా 15 సంవత్సరాల తర్వాత రెపరెపలాడడానికి ప్రధాన కారణమైన శిరీష దేవి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటున్నారు. నేపథ్యంలో రంపచోడవరం నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ జూన్ 12వ తేదీన నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆదేశాల మేరకు ముందస్తుగా అమరావతి చేరుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అమరావతి పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చన్ననాయుడు, మాజీ మంత్రి నక్క ఆనంద బాబు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ ప్రముఖులను శనివారం ఎమ్మెల్యే హోదాలో తొలిసారిగా మిరియాల శిరీష దేవి, ఆమె భర్త రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ కలిసారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు అభినందనలు తెలుసుకొని శుభాకాంక్షలు అందుకున్నారు. గిరిజన ప్రాంతంలో అంగన్వాడీ కార్యకర్తగా శిరీష దేవి పనిచేసి అనేక ఇబ్బందులు ఎదుర్కొని పోరాడి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడంపై పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసినవారికి అధినేత చంద్రబాబు నాయుడు మంచి గుర్తింపు ఇస్తారని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ గిరిజన ప్రాంతం నుండి మంచి విజయం సాధించిన శిరీష దేవికి గిరిజన మంత్రి పదవితో మరింత గుర్తింపు ఇవ్వాలని పార్టీ క్యాడర్ కోరుతున్నారు.

రోడ్ల నిర్మాణానికి కృషి

-రోడ్ల పరిస్థితిపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి పంచాయతీ కార్యాలయంలో అనపర్తి నియోజకవర్గం సంబంధించి ఆర్ & బి డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నాలుగు మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లలతో అనపర్తి నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే విలంబి రామకృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రోడ్లు కనీసం మరమ్మతులకు నోచుకోలేదని రోడ్లు దుర్భరమైన స్థితిలో ఉండడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కాకినాడ – రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు పునర్నిర్మాణం అత్యవసరమని అనేక ప్రమాదాలకు కారణమవుతున్న ఈ రోడ్డును మొదట ప్రయాణానికి ఆటంకం లేకుండా మరమ్మత్తులు చేస్తామన్నారు. అదే విధంగా సింగంపల్లి – రంగంపేట రోడ్ కూడా పూర్తిగా అధ్వాన్నమైన పరిస్థితి లో ఉందని, అదే విధంగా గొల్లల మామిడాడ పరిధిలో కొంతమేర మిగిలిన రోడ్ ను పూర్తి చేస్తామన్నారు. మన ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ కావడంతో కేంద్రంతో చర్చించి, కెనాల్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు తాను, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరితో కలసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అతి త్వరలోనే కెనాల్ రోడ్ మరమ్మత్తులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వారా కుమారి, ఎన్డీఏ నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరని లోటు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరని లోటు అని కొవ్వూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మరియు ఫైబర్నెట్ అధినేత మైపాల రాంబాబు పేర్కొన్నారు. కొవ్వూరు ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లా స్వామి నాయుడు ఆధ్వర్యంలో శనివారం అస్సోసియేషన్ కార్యాలయం వద్ద రామోజీరావు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా మైపాల రాంబాబు మాట్లాడుతూ జర్నలిజం చరిత్రలో ఒక మహా అధ్యాయం ముగిసిందని జర్నలిజం ద్వారా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన వ్యక్తి మరణం బాధాకరం అనిఅన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పలువురికి రామోజీరావు ఆదర్శంగా నిలిచారని అన్నారు. న్యాయవాదులు ఏలూరి గోపాల కృష్ణ, కోడూరి వీరరాఘవులు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గంధం బాబ్జి, జి.వి.వి సత్యనారాయణ, రిపోర్టర్ గోలి వెంకటరత్నం తదితరులు మాట్లాడుతూ పత్రిక రంగంలో రామోజీరావు చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు శర్మ, ప్రకాష్, దాను, సురేష్, అయ్యప్ప, ఎర్రన్న,ప్రసాద్,రామారావు,అవినాష్,సాయి,ఈశ్వర్,హరి,రవి, భాను తదితరులు పాల్గొన్నారు.

అనపర్తిలో చరిత్ర సృష్టించిన నల్లమిల్లి

-బీజేపీ నుండి ఎమ్మెల్యేగా ఘన విజయం

-20,850 ఓట్ల మెజారిటీతో భారీ విజయం

పెదపూడి, మేజర్ న్యూస్ : అనపర్తి ఎమ్మెల్యేగా ఎన్డిఏ కూటమి నుండి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రెండవ సారి ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించారు. నియోజకవర్గ ప్రజలు 20 వేల 850 ఓట్ల భారీ మెజారిటీ తో తిరుగులేని విజయాన్ని అందించారు. వైకాపా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పై నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలుపొందారు. ఈ మేరకు అనపర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మాదవి నుండి ఎన్నికైనట్టు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. రామకృష్ణారెడ్డి తండ్రి మూలారెడ్డి సుమారు 20 ఏళ్లు ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలు అందిస్తే కొడుకు రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే గా రెండవ సారి ఎమ్మెల్యే గా విజయం సాధించడంతో అనపర్తి నియోజకవర్గాన్ని ఏలబోయే ఎమ్మెల్యే గా చరిత్రలోకి ఎక్కారు. అనపర్తి చరిత్రలో ఈ తండ్రి కొడుకుల రికార్డు చిరస్మరణీయమనీ చెప్పుకోవచ్చు. ఇది ఎప్పటికీ చెరిగిపోని శాశ్వత రికార్డుగా పేర్కొవచ్చు. ఓ అర్ధ శతాబ్దం పాటు నల్లమిల్లి కుటుంబం అనపర్తి అభివృద్ధిలో భాగం కావడం అనేది మామూలు విషయం కాదు. ఈ విజయం తో తెలుగు దేశం , బీజేపీ, జనసేన తమ్ముళ్లు ఉరకలెత్తే ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటున్నారు. పోలీసు ఆంక్షలు వున్నప్పటికీ నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కూటమి శ్రేణులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో మునిగారు. ఎమ్మెల్యే గా భారీ విజయం తో నల్లమిల్లి విజయం సాధించడంతో కార్యకర్తలు, నాయకులు నల్లమిల్లి కు ఘన స్వాగతం పలికారు. అనపర్తి చరిత్రలో బీజేపీ నుండి ఎమ్మెల్యే గా గెలిచి నల్లమిల్లి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఎమ్మెల్యే గా భారీ విజయం అందించిన పెదపూడి, రంగంపేట, బిక్కవోలు, అనపర్తి మండల ప్రజలకు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రజలకు మంచి పాలన అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గా విజయం సాధించిన నల్లమిల్లి కు టీడీపీ నాయకులు పుట్టా గంగాధర్ చౌదరి, కోటికలపూడి సత్తిబాబు, రామేశ్వరం ఎంపీటీసి మద్దూరు సూరిబాబు, సింగినీడి నాగ తిరుపతి రావు(దత్తుడు), జనసేన నాయకులు ఆర్. నాగు, బీజేపీ తోటకూర వెంకటేశ్వరావు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే చినరాజప్పకు అభినందన

సామర్లకోట,మేజర్న్యూస్: పెద్దాపురం నియోజకవర్గంలో వరుసుగా మూడోసారి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి హ్యాట్రిక్ విజయం సాధించిన పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ను శనివారం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.అలాగే సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా బుజ్జి, చల్ల కొండ, కోట అప్పారావు, మార్ని వీర్రాజు, గుత్తిత్తి సత్తిబాబు, తలారి శ్రీనివాస్, పలివెల చంద్రశేఖర్ తదితర కార్యకర్తలు ఎమ్మెల్యే చిన రాజప్ప నీ గజమాలతో సత్కరించి,దుశ్శలువతో అభినందించి సత్కరించారు.

త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపించిన జమాల్ ఖాన్

కూనవరం,మేజర్న్యూస్ : కూనవరం విఆర్పురం మండలంలో గిరిజనులకు చేతి పంపులు మోటర్లు సౌకర్యం కల్పించారు. దానిలో భాగంగా గోదావరి పరివాహక ముంపు గ్రామంఅయిన వడ్డీగూడెం గ్రామస్తులకు గోదావరి నుండి త్రాగునీటినీ సరపరా చేసేందుకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాలాఖాన్ ఆధ్వర్యంలో వారి జేకే సిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు 77 వేల రూపాయలు విలువైన తాగునీటి మోటార్లను గ్రామస్తులకు ఆయన అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు జమాల్ ఖాన్ ఔదార్యాన్ని సేవ గుణాన్ని అభినందించారు ప్రశంసలతో ముంచెత్తారు ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఉన్నంతలోనే ఆదుకోవాలని ఒక సంకల్పంతో ఈ చిన్న సహాయం అందించడం జరిగిందని అన్నారు. గత మూడు రోజుల క్రితం వడ్డిగూడెం గ్రామంలో పర్యటించిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు త్రాగునీటి ఇబ్బంది ఉందని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరగా ఏమి కావాలో చెప్పవలసిందిగా ప్రజలను అడిగారు. గ్రామస్తులు రెండు మోటార్లు కావాలని కోరడం జరిగింది. అడిగినదే తడవుగా జమాల్ ఖాన్ మోటర్లు శనివారం అందజేస్తున్న అని చెప్పి చెప్పిన మాట ప్రకారం మోటర్లను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ జమాల్ ఖాన్ అన్నమాట నిలబెట్టుకున్నారని ఆయన మాటంటే శిలా శాసనములనే ఉంటుందని మాట తప్పని మనిషి అని అన్నారు. పేద బలహీన వర్గాలకు ప్రకృతి విపత్తుల బాధితులకు అగ్ని ప్రమాద బాధితులకు వరద బాధిత నిర్వాసితులకు కుల మత తారతమ్యం లేకుండా అందరికీ ఒకేలా సహాయ సహకారాలు అందించే గొప్ప గుణం ఉన్న మనిషి జమాల్ ఖాన్ అని అన్నారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ అల్లా కరుణించాడని తనకు సేవ చేసే మహాభాగ్యం కల్పించాడని పరులకు కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే శక్తి సామర్థ్యాలు ప్రసాదించాడని ఆ మేరకు తాను ఉడుత భక్తిగా తన వంతు సాయం చేస్తున్నానని తనను చూసి మరికొందరు స్ఫూర్తిగా మారి సాటి మనిషికి సహాయ గుణం కలగాలని ఈ సందర్భంగా తెలిపారు. దాహార్తిని తీర్చి నేనున్నానని భరోసా ఇచ్చిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, సొసైటీ మాజీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్ ముత్యాల రమేశ్ సర్పరాజ్, సూఫీ, మాజీ సర్పంచ్ చింతూరు సోడి శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు ఎస్కే, షాజహాన్, ఎస్ కే, రియాజ్, ఇంతియాజ్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజప్పకు అధికారుల అభినందన

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పను పలువురు అధికారులు కలసి అభినందనలు తెలిపారు. పెద్దాపురం నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీ తో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే రాజప్పను శనివారం మండల విద్యాశాఖధికారి వై శివరామ కృష్ణయ్య, పెద్దాపురం సిఐ రవికుమార్, సామర్లకోట ఎస్ఐ మౌనిక, నియోజక వర్గానికి చెందిన పలువురు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు వేసి, దుస్సాలువాలు కప్పి అభినందించారు.

బిజెపిలోకి చేరిన వైస్సార్సీపీ సర్పంచ్

అనపర్తి,మేజర్న్యూస్: మండలంలోని, రామవరం గ్రామ వైస్సార్సీపీ సర్పంచ్ గిరడా గంగాభవాని రాజు దంపతులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం తీసుకున్నారు. సర్పంచ్ దంపతులతో పాటు అదే గ్రామానికి చెందిన మరో 50 కుటుంబాలు బీజేపీలోకి చేరాయి. పార్టీలో చేరిన అందరికీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సారధ్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడం సాధ్యమని గంగాభవని అన్నారు. అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సారధ్యంలో అనపర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో అనపర్తి నియోజకవర్గ స్థాయిలో బిజెపిలోకి చేరికల పర్వం భారీ స్థాయిలో ఉంటుందని, అనపర్తి నియోజకవర్గం కాషాయ రంగు పూసుకుంటుందని ప్రజలు అనుకుంటున్నారు.

వరదల సమయంలో మెరుగైన వైద్యం అందిస్తాం

-జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. కృష్ణారావు

కూనవరం, మేజర్ న్యూస్ : చింతూరు డివిజన్లో ఈ ఏడాది వర్షాకాలం సీజన్ గోదావరి వరదల సమయంలో కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , చింతూరు ఏరియా ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీ.సీ.హెచ్.ఎస్) డా. కృష్ణారావు తెలిపారు. శనివారంనాడు ఆయన కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు అత్యవసర మందులు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఈ సమయంలో అదనంగా వైద్యాధికారులలతో పాటు పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా రోగులకు కావలసిన వసతులు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబుకు సూచించారు. గోదావరి వరదల సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని కనుక జనరేటర్ పూర్తిస్థాయిలో వినియోగంలో ఉండే విధంగా చూడాలన్నారు. జనరేటర్ కు కావలసిన డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. సీ.హెచ్. సీలో ఉన్న బ్లడ్ బ్యాంకు లో బ్లడ్ స్టోరేజ్ ఉండే విధంగా చూడాలన్నారు. వరదల సమయంలో ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు మంజూరు చేయరాదని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో ని రికార్డులను , బ్లడ్ బ్యాంక్ గదిని , జనరేటర్ ను డీ.సీ.హెచ్.ఎస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, గైనకాలజిస్టు డా. పి. శ్వేత , చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డా. టీ.వీ శేషిరెడ్డి , డా. బి. వివేక్ నాయక్ , డా.సుభాష్ , హెడ్ నర్స్ బి. బొజ్జి , డీసీహెచ్ ఎస్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ , జె. శ్రీనివాస్ రెడ్డి , ఫార్మసీ ఆఫీసర్ టి. జోగారావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి,మేజర్న్యూస్ : పద్మ భూషణ్ గ్రహీత, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చాలాదుర దృష్టకరమని, ఆయన ఎందరకు ఆదర్శప్రాయంగా నిలిచారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రామోజీరావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా పెంచింది నందమూరి తారక రామారావు అయితే తర్వాతి స్థానంలో రామోజీరావు నిలుస్తారని,భారతప్రభుత్వం అత్యున్నతమైన పురస్కారం పద్మవిభూషణ్ ఇచ్చి గౌరవించిందని అన్నారు. అంతేకాకుండా ప్రధానంగా మీడియా రంగంలో ఒక సంచలనం సృష్టించిన వ్యక్తి రామోజీరావు అని, రామోజీ ఫిలిం సిటీ నిర్మించి, సినీ రంగానికి బాసటగా నిలిచి ఒక అద్భుతం సృష్టించారని, ఆయన ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని,ఆయన కుటుంబానికి, రామోజీ ఫిలిం సిటీ సిబ్బందికి, ఈనాడు సిబ్బందికి తన సానుభూతిని తెలియజేస్తున్నా మని అన్నారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామోజీరావు మృతికి టిడిపి నాయకులు ఘన నివాళి

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రముఖ,నిర్మాత,వ్యాపారవేత్త,ప్రముఖ పత్రిక గ్రూపుల అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి సంబంధించి సామర్లకోట మఠం సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అడబాల కుమారస్వామి బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి శనివారం సాయంత్రం రామోజీరావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రామోజీరావు మృతి చాలా విచారకరమని,ఆయన జీవితాన్ని యువత అంతా ఆదర్శంగా తీసుకోవాలని, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వ్యక్తి, ఎంతోమందికి జీవనోపాధి కలిగించి, టీవీ రంగం లేని రోజుల్లో ఈనాడు పేపర్ స్థాపించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ఆయన అడుగు పెట్టిన అన్ని రంగాల్లోనూ సరికొత్త ఒరవడి సృష్టించిన వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, గోలు వెంకట అప్పారావు చౌదరి, తాతపూడి అరుణ వంశీ, చుండ్రు బలరాం, కాపవరపు కుమార్, నూతలపాటీ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కుటుంబం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దర్శనం చేసుకున్నారు. శనివారం మధ్యాహ్న సమయంలో జ్యోతుల నెహ్రూ మణి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదా స్వీకరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నాకు ఇంతటి ఘనవిజయాన్ని అందించిన జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆ స్వామి వారి కృపాకటాక్షాలతో ఎప్పుడు సుభిక్షంగా ఉండాలని అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ ఐదు సంవత్సరాల చంద్రబాబు పరిపాలనలో సంక్షేమ అభివృద్ధితో ప్రజలు కష్టాలు తీరతాయని ఆయన అన్నారు. ఆయన వెంట తోట సర్వారాయుడు, జంపన సీతారామచంద్ర వర్మ, సింహాచలం రిటైర్డ్ పిఆర్ఓ తులా రామారావు, సుంకవిల్లి రాజు, పాతంశెట్టి బాబ్జి, బోదిరెడ్ల సుబ్బారావు, కంచి కృష్ణార్జున, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు రామోజీరావుకు టిడిపి నాయకుల నివాళులు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఈనాడు గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీరావుకు శనివారం టిడిపి నాయకులు నివాళులర్పించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీరావు చేసిన సేవలను పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాలచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

వైద్యం వికటించి బాలుడు మృతి

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : ఒక వైద్యుడు వల్ల నిండు ప్రాణం పోయిన సంఘటన యు.కొత్తపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడలో ఒక ప్రైవేటు శాంతి హాస్పిటల్ వైద్యుడు నిర్లక్ష్యపు వైద్యం అందించడంతో వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన ఉప్పాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కోనపాపేటకు చెందిన సూరాడ ప్రదీప్ (14) 9వ తరగతి చదువుతున్న బాలుడిని గతవారం క్రితం కడుపునొప్పి, జ్వరం వస్తుందని శాంతి హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా అక్కడున్న వైద్యుడు ఇండక్షన్లు చేసి, టాబ్లెట్లు ఇచ్చి వేసుకోమని తెలిపి పంపించారు. అయితే టాబ్లెట్లు వేసుకున్న మరుక్షణం మందులు వికటించడంతో బాలుడు ప్రాణాలు కోల్పో యాడు. దీంతో మృతి చెందిన బాలుడు తల్లిదండ్రులు వైద్యుడ్ని నిలదీయగా 5 లక్షల 50 వేల రూపాయలుకు రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అన్యం పుణ్యం తెలియని బాలుని తెలిసీతెలియని వైద్యంతో చంపేసాడని పెద్ద ఎత్తున ధుమారం రేగుతోంది. ఉప్పాడలో చాలామంది సొంతంగా సర్టిఫికెట్లు లేకుండా క్లినిక్లు పెట్టుకుని వచ్చీరాని వైద్యంతో తీరప్రాంత గ్రామస్తులను మోసం చేస్తున్నారని చాలా మంది అంటున్నారు. వీరిపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో తెలియని వైద్యం అందించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఉప్పాడలో జోరుగా ప్రచారం జరుగుతుంది. వివరణ కొరకు శాంతి హాస్పిటల్ బోర్డుపై ఉన్న నెంబరుకు వైద్యుడు కోసం ఫోను చేయగా ఆయన గత వారం రోజుల నుంచి రావడం లేదని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి అనుమతులు లేని క్లినిక్‌లపై కొరడా ఝుళిపించాలని ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. స్వామివారిని ఎమ్మెల్యేలు పెనుమచ్చ ధర్మరాజు, వేగుళ్ల జోగేశ్వరరావు లు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సత్యనారాయణరాజు అకాల మృతి సంఘానికి తీరని లోటు

కాకినాడ,మేజర్న్యూస్ : జిల్లా భట్రాజు సంఘానికి గౌరవ సలహాదారుగా విశిష్టసేవలు అందించిన సత్యనారాయణరాజు అకాల మృతి సంఘానికి తీరని లోటని తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంక్షేమ సంఘఅధ్యక్షుడు,సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం కాకినాడలో చుక్కన సత్యనారాయణరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కు, భట్రాజుల సంఘానికి ఎన్నో సేవలు అందించారని, యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమనేత, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘానేత, సిపిఎం సీనియర్కళాకారుడు,మంచి స్నేహశీలి సత్యనారాయణరాజు అకాల మృతి తీరని లోటని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భట్రాజు సంఘ కార్యదర్శి చల్లగాలి వెంకటరామరాజు,సంయుక్తకార్యదర్శిభల్లం పరమహంస రాజు, కాకినాడ జిల్లా సంఘ అధ్యక్షుడు పెంటపాటి రామకృష్ణం రాజు,కార్యదర్శి వేదరాజు సూర్యనారాయణరాజు,ఉపాధ్యక్షుడు మహిళా అధ్యక్షురాలు వి.శైలజ తదితరులురాజు మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

రామోజీరావు మరణం దిగ్భ్రాంతి కలిగించింది

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, కృషి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి మీడియా, వ్యాపార రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు, పత్రికా రంగానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏరియా హాస్పిటల్ తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్.

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏరియా హాస్పిటల్‌లో పలు విభాగాలను ఇంచార్జి డి.సి.హెచ్.ఎస్. కృష్ణరావు శనివారం తనిఖీ చేసారు. ఆసుపత్రి నూతన బిల్డింగ్ ను ఆయన సందర్శించి, అవసరమైన మౌలిక సదుపాయాలు గురించి సంబంధిత అధికారులు, బిల్డింగ్ ఇంజినీర్లు ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణరావు హాస్పిటల్‌లో రికార్డ్స్, పేషెంట్ వార్డ్స్, బ్లడ్ బ్యాంకు గురించి వివరాలు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి, హాస్పిటల్ స్టాఫ్, డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నార.

కోయ పూర్భంతోనే సంస్కృతి సాంప్రదాయాలు, హక్కులు కాపాడబడతాయి.

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని శనివారం సంతపాకల గ్రౌండ్‌లో కోయ పూర్భం మొదటి సదస్సును నిర్వహించడం జరిగింది. ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 5వ షెడ్యూల్ ప్రాంతాలలోని గ్రామాలలో పూజార్లు, ఏపార్లు, పిన పెద్దలు నాయకత్వంలోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వస్తుందని ఆదివాసులకు నమ్మకం ఉందని దేశానికి కూడా ఆదివాసీ గ్రామాలు పట్టుకొమ్మలని వీటి ద్వారానే సమాజం సమతా స్థితిలో ఉంటుందని ఏజన్సీ ఏరియాలో పూజార్లకు, ఏపార్లకు గౌరవ వేతనాన్ని రూ.5వేలు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి గానీ, గిరిజన సంక్షేమశాఖ నుండి ఇవ్వాలని అన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడే పూజార్లకు, ఏపార్లకు ప్రత్యేక భవనాన్ని కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్ కోరారు. నిరుద్యోగులకు ఏజన్సీలో ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తేవాలని, ముంపు మండలాలు అన్నింటిని కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సంవత్సరానికి మూడు సార్లు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల నుండి పూజార్లు తుర్రం రాజయ్య, ఉయిక రాజులు, దుమ్మిరి బ్రహ్మయ్య, కలుముల కన్నయ్య, కౌలురి రాజులు, ఊకే బాబు, పులి వీరయ్య, సున్నం కన్నయ్య, గొంది శ్రీను, కౌలూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రామోజీ రావు మృతి తెలుగు జాతికి మరియు మీడియా రంగానికి తీరని లోటు

- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు

ఎటపాక, మేజర్ న్యూస్ : తోటపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం రామోజీరావు చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మాట్లాడుతూ రామోజీరావు తన స్వయంకృషితో మీడియా రంగంలో దేశంలో రారాజుగా వెలుగుందుతూ, ఇటు సినిమా రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామోజీ ఫిలిం సిటీ నెలకొల్పడంలో గాని, తెలుగు ప్రజల నమ్మకానికి చిరునామా మార్గదర్శి చిట్ ఫండ్స్ కానీ, ఇటు రైతుల ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడంలో అన్నదాత కార్యక్రమం రూపకల్పనలో కానీ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని చిరునామా రామోజీరావు అని ఈ సందర్భంగా అన్నారు. ఈరోజుకు కూడా పార్టీలకతీతంగా ఈటీవీ 9 గంటల వార్తలు కోసం టీవీల ముందు పడిగాపులు కాయడం ఒక రామోజీరావుకి సొంతమని, మీడియా రంగంలో ఆయన పాత్ర ఎప్పటికీ మర్చిపోలేనిది అని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా నాయకులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, మాజీ మండల కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు, రావి విజయ్, నల్లజాల వెంకన్న, నల్లజాల ప్రసాద్, నల్లజాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వల్లభనేని వీరభద్రరావు, గొల్ల కృష్ణ, నల్లజాల కోటి తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు పాటు కుంతీదేవి జాతర మహోత్సవాలు

పెదపూడి, మేజర్ న్యూస్ : ఈనెల 9, 10 తేదీల్లో మండల కేంద్రమైన పెదపూడి లో కుంతీదేవి జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు స్థానిక అంబేద్కర్ యూత్ తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి . ఈ ఉత్సవం నిర్వహించి తొమ్మిదేళ్లు అయిందని మరల ఇప్పుడు చేస్తున్నామన్నారు. కుంతీదేవి అమ్మవారికి ప్రతిరోజు దీపారాధన చేస్తారన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవం రెండు రోజులపాటు ఉత్సాహంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర పురస్కరించుకుని 20 గారడీలు, నాలుగు తీన్మార్ డబ్బులు బృందాలు, మూడు బ్యాండ్ మేళాలు, రెండు కాళికా దేవతామూర్తుల వేషధారణలు ,ప్రజలను గగుర్పాటుకు గురి చేసే అఘోర నృత్యాలు, భారీ బాణసంచా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ప్రత్యేక విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ నృత్యాలు రెండు రోజులు పాటు గ్రామములో ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అంబేద్కర్ యూత్ తెలిపారు. ఈ ఉత్సవానికి సంబంధించి నెల రోజులపాటు ఆలయంలో కుంతీదేవి అమ్మవారికి ప్రత్యేక భజన బృందాలు కీర్తనలను ఆలాపిస్తున్నారు. మండల నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు.

టిడిపి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి మండలాల వారీగా వచ్చిన మెజార్టీ ఓట్లు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన మిరియాల శిరీష దేవి 9139 ఓట్లు మెజార్టీ తో వైసీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి పై గెలుపొందడం జరిగింది.ఈ విజయంలో భాగస్వామ్యులైన టీడీపీ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు జనసేన, బీజేపీ శ్రేణులకు,అభిమానులకు, ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. రంపచోడవరంలో 208035ఓట్లు పోలయ్యాయి.మండలాల వారీగా మెజార్టీ రాజవొమ్మంగి 3193,అడ్డతీగల 1068,గంగవరం 3437,రంపచోడవరం 2267,దేవీపట్నం 842,కూనవరం1492,వై. రామవరం -721,మారేడుమిల్లి455,చింతూరు -87,విఆర్ పురం -663,ఎటపాక -2249,పోస్టల్ టీడీపీ మెజార్టీ 1015 ఓట్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. టిడిపి90087, వైసిపి80948, సిపిఐ ఎమ్(ఇండియా కూటమి)21265, ఇతరులు10939, నోటా 7269 ఓట్లు పోలయ్యి నట్లు రంపచోడవరం నియోజకవర్గం చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ గణజాల తాతారావు తెలిపారు.

శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకి ఘన నివాళి

చింతూరు, మేజర్ న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత, పత్రిక రంగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అక్షర ధీరుడు చెరుకూరి రామోజీరావు కి చింతూరు శబరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ సభ్యులు ఆయనకి చిత్ర పటానికి ఘన నివాళి అర్పించి మౌనం పాటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.కె.జానీ, సత్య, ప్రేమ్ నాథ్, నరేష్, కుమార్, ములకలపల్లి రవీంద్రనాథ్, తమ్మిశెట్టి శ్రీను లు పాల్గొన్నారు.

ప్రజాతీర్పును గౌరవిస్తాం

- మాజీ ఎంపీ వంగా గీత

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై వైయస్సార్ పార్టీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో నాయకులతోనూ కార్యకర్తలతోనూ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె పవన్ కళ్యాణ్ విజయంపై స్పందించారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు, ఒక పార్టీపై మరో పార్టీ పోటీ చేయకపోతే రాజకీయం లేదు కదా, గతంలో చెప్పాను అన్నగారైన చిరంజీవికి పవన్ కళ్యాణ్ తమ్ముడు అయితే నేను ఆ ఇంటి ఆడబిడ్డనే, పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్ కి ఇచ్చిన తీర్పు నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను అని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత తెలియపరిచారు. రాజకీయాలు శాశ్వతం కాదు, అధికారం శాశ్వతం కాదు, ప్రజలకు చేసిన మేలే శాశ్వతం అన్నారు. వైయస్సార్ పార్టీలోనే ఉంటూ నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తానన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్ కి అఖండ మెజార్టీ అందించినందుకు పవన్ కళ్యాణ్‌కి కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరిచారు.